





AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



సంపుటి : ౦౨, సంచిక : ౨౨౧ కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : ౯౪౪౧౬౨౬౮౭౩, ౮౩౩౩౮౫౭౭౭౩, ౨౧ ఆగష్టు ౨౦౨౪ పేజీలు : ౮, వెల : రూ. ౨

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,


## 'గతంలో తప్పు చేసిన అధికారులను వదిలేదే లేదు'



## కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు




## వైసీపీకి షాక్ ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా



అమరావతి (అఖండ భూమి)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి.? ఆ పార్టీకి ముగ్గురు కీలక నేతలు గుడ్ బై చెప్పారు. జగన్ అధికారంలో ఉండగా ముగ్గురు నేతలు కీలక పదవులు అనుభవించారు. మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ ఈ ఉదయం రాజీనామా చేయగా కొద్దిసేపటి క్రితం ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా చేశారు. గతంలో ఆమె టీడీపీలో పని చేశారు. 2014 ఎన్నికల్లో చీరాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఇండిపెంటెండెంట్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌పై ఓడిపోయారు. అయితే ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పోతుల సునీతకు పార్టీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవం ఇచ్చారు.

## ఏపీ కేబినెట్

# కీలక నిర్ణయాలు ఇవే..!

గత ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండర్ విధానాన్ని రద్దు

ఎక్సైజ్ శాఖలో భాగమైన సెబ్ రద్దుకు గ్రీన్ సిగ్నల్

22ఏ భూముల వివాదాలపై చర్చ

సర్వే రాళ్లు, రైతుల పాస్ పుస్తకాలపై అప్పటి సీఎం బొమ్మలు తొలగించాలని నిర్ణయం

రాష్ట్రంలో కొత్తగా 2774 కొత్త రేషన్ షాపుల ఏర్పాటు

దెబ్బతిన్న ప్రాజెక్టుల్ల నిర్మాణాల రిపేర్‌కు నిధులు విడుదల

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చ

పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి ఆ ప్రాంతానికి నీటిని ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకు రూ. 1,286 కోట్లు విడుదల



అమరావతి (అఖండ భూమి)

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వం


## విష జ్వరాలతో ఆంధ్రప్రదేశ్ కాస్త..

# జ్వరాంధ్రప్రదేశ్‌గా

## ఆంధ్ర మారింది - వైస్ షర్మిల



# ఈ కేబినెట్ భేటీలో చంద్రబాబు సీరియస్



## పేరు చెడగొడుతున్నారంటూ తీవ్ర ఆగ్రహం

అమరావతి (అఖండ భూమి)

ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ జరిగింది ఈ భేటీలో అధినేత చంద్రబాబు సీరియస్ అయ్యారు. ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లూ పార్టీకి ఉన్న మంచి పేరును చెడగొడుతున్నారంటూ నిప్పులు చెరిగారు. ఆ ముగ్గురు ఎమ్మెల్యేల వల్ల పతిష్ట దెబ్బతింటోందని ధ్వజమెత్తారు. అటు మంత్రులు సైతం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లాల్లో ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రజలకు మంత్రులు అందుబాటులో ఉండాలని, పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చేలా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు మంచి చెడులు సూచించాల్సిన బాధ్యతలను మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా ఎమ్మెల్యేలు చూసుకోవాలన్నారు. ఆ బాధ్యతను సైతం మంత్రులే తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు

## తెలంగాణ తల్లి విగ్రహ శంఖుస్థాపనపై

### సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్



తెలంగాణ(అఖండ భూమి)

## రాష్ట్రాల సీఎస్‌లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్



ఢిల్లీ (అఖండ భూమి)

: దేశంలోని అన్ని రాష్ట్రాల సీఎస్‌లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ రహదారులు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణంపై ఈ సందర్భంగా సీఎస్‌లతో చర్చించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు. అమృత్ 2.0 వంటి ప్రగతి అంశాలపై ప్రధాని ఫోకస్

## కేంద్రం గుడ్ న్యూస్.. ఏపీకి -2, తెలంగాణ -1 స్మార్ట్ సిటీస్ కేటాయింపు



ఢిల్లీ (అఖండ భూమి)


: ఏపీకి కేంద్రం మరో గుడ్ న్యూస్ తెలిపింది.

## భవిష్యత్‌కు సీఎం రేవంత్ బంగారు బాటలు

### 43 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం

హైదరాబాద్ (అఖండ భూమి)

హైదరాబాద్ ప్రజల సమస్యలకు హైడ్రా శాశ్వత పరిష్కారం అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రాకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. చెరువుల పరిరక్షణతో కొందరికి నష్టం జరుగొచ్చు.. కానీ శాశ్వత లాభం తప్పకుండా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్



# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

తీసుకొచ్చిన రివర్స్ టెండర్ విధానాన్ని రద్దు ప్రతిపాదనకు మంత్రులు ఆమోదం తెలిపారు. ఈ విధానంలో చాలా అవకతవకాలు జరిగాయని, సొంతవారికే కాంట్రాక్టులు ఇచ్చుకున్నారనే ఆరోపణలు రావడంతో మంత్రులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చించిన మంత్రులు పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి ఆ ప్రాంతానికి నీటిని ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకు రూ. 1,286 కోట్లు విడుదల చేయాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఎక్సైజ్ శాఖలో భాగమైన సెబ్ రద్దుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 22ఏ భూముల వివాదాలపై చర్చించిన కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని నిర్ణయించారు. భూముల సర్వే రాళ్లు, రైతుల పాస్ పుస్తకాలపై గత ప్రభుత్వం అప్పటి సీఎం బొమ్మలను వేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన మంత్రులు వాటన్నింటిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ చిహ్నంతో కొత్తగా 21.86 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే సర్వే రాళ్లపై జగన్ బొమ్మలను తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 2774 కొత్త రేషన్ షాపుల ఏర్పాటు చేయడంతో పాటు వాటిల్లో ఈపీఓఎస్ మెషీన్లను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఇందుకు రూ. 11.50 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టుల్లో దెబ్బతిన్న నిర్మాణాల రిపేర్‌కు నిధులు విడుదల చేసేందుకు మంత్రులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు

# జ్వరాంధ్రప్రదేశ్‌గా ఆంధ్ర మారింది - వైస్ షర్మిల

అమరావతి

రాష్ట్రంలో డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పేషెంట్లతో ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని విష జ్వరాలు వణికిస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యం పనికిరాదని హితవు పలికారు. విష జ్వరాలతో ఆంధ్రప్రదేశ్ కాస్త.. జ్వరాంధ్రప్రదేశ్‌గా మారిందని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ ఇస్తున్న దుస్థితి కనిపిస్తోందని అన్నారు. ఈ ఐదేళ్లు గత సర్కారును తిడుతూనే కాలయాపన చేస్తారా? లేక ప్రజా సంక్షేమాన్ని పట్టించుకుంటారా? అని ప్రశ్నించారు. డెంగ్యూ వ్యాధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. పరిస్థితి అందుబాటులో వచ్చే వరకు సీఎం నేరుగా పర్యవేక్షించాలని సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా షర్మిల ట్వీట్ చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహ శంఖుస్థాపనపై

## సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్

శంఖుస్థాప కార్యక్రమం మరపురాని ఘట్టమని, మట్టి బిడ్డగా ఈ అదృష్టం నాకు దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ శంఖుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల ప్రజల మనోఫలకం పై కొలువైన నిలువెత్తు రూపం, నా తల్లీ తెలంగాణమా అని ప్రతి గుండె వినిపించే శబ్ధం "తెలంగాణ తల్లి" అని తెలిపారు. అలాగే రాష్ట్ర పరిపాలన కేంద్రం సచివాలయ ప్రాంగణం ఆ తల్లి కొలువయ్యేందుకు వేదికైందని చెబుతూ.. ఈ మట్టి బిడ్డగా తెలంగాణ తల్లిని సచివాలయంలో ప్రతిష్ఠించే అదృష్టం నాకు దక్కిందని చెప్పారు. ఈ జన్మలో మరువలేని మరపురాని ఘట్టం ఈ శంకుస్థాపన మహాకార్యమని రేవంత్ రెడ్డి ఎక్స్ లో రాసుకొచ్చారు. కాగా డిసెంబర్ 9 లోగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు సహా కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు.

# భవిష్యత్‌కు సీఎం రేవంత్ బంగారు బాటలు

## 43 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం

భవిష్యత్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారని అన్నారు. దోమల బెడద నివారణకే మూసీ ప్రక్షాళన చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, తెలంగాణలో హైడ్రా ప్రకంపనలు కొనసాగుతున్నాయి.. జూన్ 27నుంచి తెలంగాణలో హైడ్రా సంస్థ ఆక్రమణల తొలగింపు చేపట్టింది. ఇప్పటిదాకా 43 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

# ఈ నెల 30న నరసరావుపేటలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మొదటి ఉమ్మడి పర్యటన

నరసరావుపేట

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా భారీ విజయం సాధించిన జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అధికారంలో వచ్చిన వెంటనే కేబినెట్ కూర్పు చేసిన సీఎం.. డిప్యూటీ సీఎం.. వెంటనే రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గత ప్రభుత్వం చేసిన అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూనే అన్ని వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నారు. అలాగే రాష్ట్ర రాజధాని విషయంలో కేంద్రంతో చర్చిస్తూ.. మెరుపు వేగంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఏపీ కేబినెట్ సమావేశం నిర్వహించి పలు కీలక నీర్ణయాలను తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు.. ఎక్కడ కూడా ఒకే స్టేజి ని పంచుకోవడం లేదు. అయితే ఈ నెల 30న నరసరావుపేటలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అక్కడ జరిగే వన మహోత్సవం లో ఇద్దరు నేతలు కలిసి పాల్గొననున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కల్యాన్, చంద్రబాబు నాయుడు కలిసి పాల్గొనబోతున్న మొట్టమొదటి ఉమ్మడి పర్యటనగా ఇది నిలవనుంది.

# 'గతంలో తప్పు చేసిన అధికారులను వదిలేదే లేదు'

అమరావతి

: కేబినెట్ భేటీలో మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తప్పు చేసిన అధికారులను ఎవరిని వదిలేదే లేదని మరోసారి హెచ్చరించారు.

తప్పులు చేసిన వారందరి పేర్లు రెడ్‌బుక్‌లో ఉన్నాయని అన్నారు. రాజధాని పరిధిలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎవరి పైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని తెలిపారు. ఆరోగ్య శ్రీ పై జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పార్టీ కోసం కష్టపడిన వారికే నామినేటెడ్ పదవులు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ నొక్కి చెప్పారు. ఇక కేబినెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ రేంజ్‌లో ఫైర్ అయిన విషయం తెలిసిందే. ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తనతో ఇన్నాళ్లు నిర్మించుకున్న మంచి పేరు దెబ్బతింటోందని మండిపడ్డారు. పేపర్ల నిండా వారు చేస్తున్న పొరపాట్లు ప్రస్తావిస్తూ వార్తలు వస్తున్నాయని ధ్వజమెత్తారు. దీనివల్ల అందరికీ చెడ్డపేరు వస్తుందని ఫైర్ అయ్యారు. మంత్రులు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

అమరావతి:

పోలవరం ప్రాజెక్టుకు రూ. 12 వేల కోట్ల నిధులు, రాష్ట్రంలో 2 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపేందుకు కేంద్ర కేబినెట్ సిద్ధంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీకి సంబంధించిన రెండు అంశాలను కేంద్రం క్లియర్ చేసిందని, కేంద్రం చర్యలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశ కలుగుతోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలు ఒక నమ్మకం, భరోసా ఇస్తున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,127 కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి లోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం కారణంగా పోలవరం ప్రాజెక్ట్‌కు చాలా ఇబ్బందులు వచ్చాయని ఆయన విచారం వ్యక్తం చేశారు.

# రాష్ట్రాల సీఎస్‌లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్

చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ పాల్గొన్నారు. కేంద్ర కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోలవరం నిధుల విడుదలకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి అవసరమైన 12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం సహా నవంబర్ నుంచి పోలవరం పనులను వేగం పెంచేందుకు మొదటి దశ ప్యాకేజీ నిధులు కీలకం కానున్నాయి.

# ఏపీకి -2, తెలంగాణ -1 స్మార్ట్ సిటీస్ కేటాయింపు

ఇప్పటికే పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మోడీ కేబినెట్ తాజాగా మరో వరం ప్రకటించింది. రాష్ట్రంలో రెండు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా 12 గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందులో ఏపీకి -2, తెలంగాణ -1 కేటాయించింది. కాగా కేంద్రంలో ఏపీ ప్రభుత్వం భాగస్వామ్యం కావడంతో రాష్ట్రానికి వరాల జల్లు కురుస్తోంది. పోలవరం ప్రాజెక్టుతో పాటు అమరావతి నిర్మాణానికి సాయం చేసేందుకు ఇప్పటికే కేంద్రం ముందుకు వచ్చింది. అలాగే వెనుక బడిన జిల్లాలకు సైతం ప్రత్యేక ప్రాకేజీ ప్రకటించింది. రాష్ట్ర విభజన హామీలపైనా కేంద్రం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో ఒక్కొక్కటిగా రాష్ట్ర సమస్యలు పరిష్కారం అవడంతో వారి కృషిపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ ఐదేళ్ల పాటు ఇలాగే రాష్ట్రానికి రావాల్సిన నిధులన్నింటిని త్వరగా విడుదల చేయాలని కూటమి నేతలు కోరుతున్నారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అస్వస్థత..అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి



ఏలూరు జిల్లా నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్న విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్న సంఘటనపై రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు.

ట్రిపుల్ ఐటీ కళాశాల అధికారులతో మాట్లాడి సంఘటనకు గల కారణాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంస్థలో చదువుతున్న విద్యార్థులు అందరికీ అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, అనారోగ్యానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ ఇతర అధికారులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలని, వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సంఘటన పై విచారణ జరిపి సమగ్రమైన నివేదికను తక్షణమే అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే నూజివీడు ట్రిపుల్ ఐటీకి వెళ్లి విద్యార్థులకు అందుతున్న వైద్యం, విద్యార్థులు ఎందుకు అనారోగ్యానికి గల కారణాల పై ఆరా తీయాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి సెర్మిష్ట నూజివీడు ట్రిపుల్ ఐటీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. కళాశాలలో అపరిశుభ్రత లేకుండా చూడాలని మంత్రి పార్థసారథి గారు ఆదేశించారు.

# అలా అయితే కూటమిలోకి ఎవరొచ్చినా ఓకే.. కేంద్రమంత్రి

అమరావతి

కూటమిలో చేరికలపై కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమిలోకి ఏ పార్టీ లీడర్లు వచ్చినా ఆహ్వానిస్తామని ప్రకటించారు. తప్పకుండా పదవికి రాజీనామా చేసే రావాలని ఆహ్వానించారు. అంతకుముందు ఏపీ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తికి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలను కేంద్రం మంజూరు చేసినట్లు తెలిపారు.

# తొమ్మిదేళ్లుగా ఒకే చోట ఇంజనీరింగ్ అధికారి విధులు

## అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీను బాబు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



ఉయ్యూరు మండలంలో నీటిపారుదల శాఖలో తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ అధికారి వైసిపి పార్టీ అధికారంలో చోడవరం నుండి డిప్యూటేషన్ పై వచ్చి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలో పనులు చేస్తూ మాతృ సంస్థలో మంజూరైన పనులను మొదలు పెట్టకుండా ఉంచారని అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి , ఐటీడీపీ మండల ఇన్చార్జ్ కురుజు శీను బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు మండలంలో చీడిపాలెం పంచాయతీ పరిధి ఐటిడిఏ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ లో చెక్ డాం మంజూరైన పనులు మొదలు పెట్టకపోవడంతో చెక్ డాం దిగువున ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి ఇంజనీరింగ్ అధికారి ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్ లో కోట్లాది రూపాయలు , ఎన్.ఆర్.ఇ జిఎస్ పనులను మండలంలో బినామి కాంట్రాక్టర్లకు వారి యొక్క పార్టనర్లను ప్రోత్సహిస్తూ పనులు చేయించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు వైఎస్ఆర్సిపి అధికారంలో మూడు శాఖలు సంబంధించి ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులు ఉండాల్సి ఉండగా ఒక్కరే పని చేయడం పైగా 9 సంవత్సరాల పాటు ఒకే చోట ఎలా విధులు నిర్వహించారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు ఈ సమస్యపై రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని శ్రీనుబాబు ఈ సందర్భంగా తెలిపారు.

# అంగన్వాడి స్థలం కబ్జా....

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**



మండలంలో గుర్రాజుపేట గ్రామం యతపేట లో ఒక ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంకు 2015,16, సంవత్సరంలో నిర్మాణం చేయడం జరిగింది అయితే అప్పటి సర్పంచి కురుందా శ్రీనివాస ఆధ్వర్యంలో జరిగింది. అయితే అంగన్వాడి సెంటర్ అనుకొని స్థలాన్ని గత ప్రభుత్వం వైయస్సార్ కాలనీ నిమిత్తం మాకు ఇచ్చింది అంటూ ఒక అస్సామీ ఆ స్థలాన్ని కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేపడుతున్నారు స్థలాన్ని కబ్జా చేస్తున్నారు . ఇంత జరుగుతున్న పంచాయతీ సిబ్బంది పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోను పుణ్యం లేదు. నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు. గ్రామస్తులు దీనిపై చర్యలు తీసుకోవాలని లేనిచో రాష్ట్ర పంచాయతీ శాఖ కిహెూంశాఖ కి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయబడుతుందని రాష్ట్ర యాత కమిటీ డైరెక్టర్ గు త్తుర్తి పాండురంగ పేర్కొన్నారు .

# ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణం.

## స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం.

ఆలమూరు**(అఖండ భూమి)**



డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న మహా



సంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల క్రితం రెడ్డి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఇటీవల పునర్నిర్మాణంలో భాగంగా రూ.40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా 26వ తేదీ సోమవారం మొదలుకొని 28వ తేదీ బుధవారం వరకు ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు విజయకుమార్ తదితరులు ఈ పూజల్లో పాల్గొన్నారు. బుధవారం గ్రామానికి చెందిన వంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి దంపతుల చేతుల మీదుగా గోపూజ,హెూమ కార్యక్రమాలు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. శ్రీనివాస కళ్యాణాన్ని, ఆనంద నిలయం వంటి గర్భాలయంలో రజతకవచాలంకృతుడై నయన మనోహరంగా దర్శనమిచ్చిన శ్రీనివాసుని దివ్యమూర్తిని దర్శించుకుని భక్తులు భక్తి తన్మయత్వంలో ఓలలాడారు.
చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆలమూరు బట్టీ యూనియన్ యాజమాన్యం రూ.70 వేలతో సిసికెమెరాలు,ఫ్యాన్లు ఏర్పాటు.

ఆలమూరు**(అఖండ భూమి)**




మండల కేంద్రం ఆలమూరులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ యువనేత బండారు సంజీవ్,ప్రముఖ వ్యాపారవేత్త ఈదల సత్తిబాబు,ఈదల నల్లబాబు,ఈదల రాంబాబు,వంటిపల్లి సతీష్,రామానుజుల శేషగిరిరావులతో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఆసుపత్రిలో మందుబాబులు,ఆకతాయిల వలన ఆసుపత్రి సిబ్బందికి సరైన రక్షణ లేదంటు, ఆసుపత్రి కిటికి అద్దాలు పగలు గొట్టడం, ప్రతిరోజు రాత్రుళ్ళు మందుబాబులు ఆసుపత్రి ప్రాంగణం నానా చెండాలం చేస్తున్నారని సిబ్బంది ఆందోళన చెందిన విషయం విదీతమే. అలాగే ఆసుపత్రిలో ఇన్ పేషంట్ల వార్డులలో ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుచున్నారన్న విషయం ఆలమూరు బట్టీ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ చల్లా దృష్టికి రావడంతో తక్షణమే ఆయన యూనియన్ నాయకులతో మాట్లాడి, వారు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు, ఫ్యాన్లు వేయించడానికి నిర్ణయించుకుని దాని నిమిత్తం అయ్యే ఖర్చు రూ.70వేలు ఇవ్వడానికి ముందుకు వచ్చి ఆయా ఏర్పాట్ల గురించి బుధవారం ఆసుపత్రికి ఆలమూరు బట్టీ యూనియన్ నాయకులు వచ్చి ఆసుపత్రి డాక్టర్ తో చర్చించి ఏర్పాట్లకు అంగీకారం తెలిపారు. అలాగే ఆసుపత్రిలో ఏ సమస్య ఉన్న మా యూనియన్ దృష్టికి తీసుకువస్తే మా వంతు సహకారం అందిస్తామని ఆసుపత్రి వైద్యులతో ప్రముఖ వ్యాపారవేత్త,బట్టీ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అందరి సమక్షంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఈదల సత్తిబాబు, ఈదల రాంబాబు, ఆలమూరు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పిటీసి రామానుజుల శేషగిరిరావు, యువనాయకులు,ఆలమూరు కో ఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్, పంచాయతీ వార్డు మెంబర్ చల్లా వెంకటేశ్వర్రావు, సిరిగినీడి పట్టాభి, బొబ్బా బాబ్జి, మాజీ ఎంపిటీసి డిపిరావు, చీపురుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం లో అఖిలభారత కొబ్బరి రైతులు సదస్సు....

## ముఖ్య అతిధిగా అయితాబత్తుల ఆనందరావు.



అమలాపురం **(అఖండ భూమి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం.భారతీయ కిసాన్






సంఘ్ ఆధ్వర్యంలో అమలాపు రంలో ప్రారంభమైన రెండవ రోజు అఖిల భారత కొబ్బరి రైతుల సదస్సు.కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొబ్బరికాయలకు గిట్టుబాటు ధర కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ల దృష్టికి తీసుకెళ్ళాలని సదస్సు తీర్మానం.చేసింది
అమలాపురం కొబ్బరి రైతుల సదస్సుకు హాజరైన అఖిల భారత కొబ్బరి రైతుల సంఘం కన్వీనర్ సుందర్ రాజన్, బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహినీ మోహన్ మిశ్రా, రాష్ట్ర అధ్యక్షుడు పరిమి రాఘవులు,సీనియర్ జర్నలిస్టు నడింపల్లి సీతా రామరాజు.
ఏపి, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల కొబ్బరి రైతు ప్రతినిధులు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావుఅఖిలభారత కొబ్బరి రైతుల సదస్సు అమలా పురం కిమ్స్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు కార్యక్రమంలో శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు పాల్గొని రైతులు యొక్క విన్న పాలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి ముఖ్య మంత్రికి అదేవిధంగా పవన్ కళ్యాణ్ కు తెలియ పరుస్తానని తెలిపారు.జలగం కుమార్ స్వామి,యాళ్ల వెంక టానందం,యాళ్ల దొరబాబు పాల్గొని కొబ్బరి రైతులు పడు తున్న ఇబ్బందులు ప్రాముఖ్యత ను తెలియపరిచారు.రాజకీ యాలు కతీతంగాకులమతాల కతీతంగా కొబ్బరి రైతులు యొక్క ఐక్యతకు పిలుపు నిచ్చారు..కార్యక్రమంలో జిల్లా నుండి ఇతర జిల్లాల నుండి రాష్ట్రాలవారీగా కొబ్బరి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ వద్దనున్న చెత్త, దుర్వాసన తొలగించి..

## విద్యార్థులను అనారోగ్యం పాడిన పడకుండా కాపాడండి

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో ఎస్టి 1 హాస్టల్ వద్ద ఉన్న చెత్త చెత్త బుట్ట సమస్య భరించలేని దుర్వాసన వస్తున్న కారణాలతో హాస్టల్లో విద్యార్థినులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా తెలపడం జరిగింది. హాస్టల్ విద్యార్థులను వేధిస్తున్న సమస్యల కారణంగా బుధవారం నర్సీపట్నంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలంటూ కార్యక్రమం నిర్వహణ గా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ మాట్లాడుతూ హాస్టల్ వద్దనున్న చెత్త బుట్ట సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా హాస్టల్ వద్ద చెత్త బుట్ట ఏర్పాటు చేసిన కారణంగా విపరీతంగా పేరుకుపోయిన చెత్తాచెదారంతో భరించలేని దుర్వాసనలు వస్తు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ కారణంగా అనేక మంది విద్యార్థులు విష జ్వరాల బారిన పడుతున్నట్లుగా కూడా తెలపడం జరిగింది. హాస్టల్ వద్ద బహిరంగంగానే కనిపించేలా చెత్త బుట్ట దుర్గంధం వస్తూనే ఉన్నప్పటికీ అధికారులు, మాత్రం ఇందుకు సంబంధించిన సమస్యలను పట్టించుకోకుండా ఉంటున్నారన్నారు. చెత్తను తొలగించు ఆయా సిబ్బంది సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం దారుణమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు కూడా మాట్లాడడం జరిగింది హాస్టల్లో తాము ఎదుర్కొంటున్న చెత్త సమస్యలు కారణంగా విద్యార్థులు అంతా వైరల్ ఫీవర్లు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ బారినపడి బాధలు పడేవారిగా కనిపిస్తున్నట్లు తెలియజేశారు. సుమారు 250




మంది విద్యార్థులు ఉండే తమ హాస్టల్ లో ఈ మధ్యకాలంలో వృషద్వరాల బారిన పడి ఎంతోమంది విద్యార్థులు తమ ఇళ్ళకి కూడా వెళ్లిపోయిన పరిస్థితి ఇక్కడ ఉందన్నారు.ఎస్టి-1 హాస్టల్ వద్ద చెత్తాచెదారం విపరీతంగా పేరుకుపోయి భరించలేని దుర్వాసనలు వస్తున్న కారణంగా విద్యార్థులు అంతా అధికంగా అనారోగ్యాల బారిన పడుతుండటంతో విద్యార్థులం భయం చెందుతున్నట్లుగా తెలియజేశారు. కావున ఇకనైనా ఇక్కడి హాస్టల్ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ సమస్యలతో కాలం గడుపుతూ బాధపడుతున్న చెత్తబుట్ట సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గౌతం, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు భార్గవ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు.

# ఈనెల 31న కొయ్యూరు లో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పర్యటన

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



ఈనెల 31న కొయ్యూరు మండలంలో పాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పర్యటించనున్నట్లు పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పర్యటనలో మండలంలో ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి మాజీ చైర్మన్లు మాజీ డైరెక్టర్లు అందరూ విధిగా హాజరై పర్యటను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

# వైపాలెం ఎస్సై పి చౌడయ్యకి శుభాకాంక్షలు తెలియజేసిన షేక్ వలి




యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

యర్రగొండపాలెంలోని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి చౌడయ్యను తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత నాయకులు షేక్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ వలి మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలను కోరారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు



# బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి **(అఖండ భూమి)**

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి)ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ పర్యవేక్షణలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆంటీ నారకోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమం లో భాగంగా బుధవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యార్థులకు గంజాయి,మాదక ద్రవ్యాల వాడకం,వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు మొదలగు విషయాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని,గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్,గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా,పీల్చిన,తమ దృష్టికి తేవాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.

# హక్కుల కోసం ఐక్యతతో పోరాడాలి. గుమ్మా రాజయ్య.



,యర్రగొండపాలెం:**(అఖండ భూమి)**

వికలాంగులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి( వి హెచ్ పి ఎస్) ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ 18 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న డివైడర్ మీద వి హెచ్ పి ఎస్ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగులు తమ హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే పరిష్కారం అవుతాయని వికలాంగులందరూ ఐకమత్యంతో పోరాడాలని పిలుపు నిచ్చారు.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటైన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పడి 17సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు 18 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.కృష్ణ మాదిగ నాయకత్వంలో తాము చేసిన పోరాటానికి కూటమి ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6వేలు సాధించుకున్నా మన్నారు.2016 వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.వికలాంగులకుప్రభుత్వ బంజారు భూములు, పక్కా గృహాలు, అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. కార్యక్రమం లో నియోజకవర్గ కార్యదర్శి కే. కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు కొత్తపల్లి. కిషోర్, నాయకులు ఆవుల శ్రీను, నాసర్ వలి, నాగయ్య,హుస్సేన్, కురంగి శ్రీను,డి. హుస్సేన్, మస్తాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి వికలాంగులకు పంచె కార్యక్రమం నిర్వహించారు

# ఎంపీపీ గా కళ్యాణి బాధ్యతలు స్వీకరణ.

జి.మాడుగుల **(అఖండ భూమి)**



మండల పరిషత్ అధ్యక్షులుగా వంతల కళ్యాణి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వంతల సెగ్మెంట్ ఎంపీటీసీ గెలుపొందిన కళ్యాణి వైసిపిలుగా గతంలో ఎన్నికయ్యారు ఎంపీగా ఎన్నికైన కొ ర్ర పద్మ తన పదవిని రాజీనామా చేయడంతో ఎంపీపీ పదవిని వంతల కళ్యాణి కు అప్పగిస్తూ ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వంతల కళ్యాణి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తన పదవి బాధ్యతను పాడేరు మాజీ ఎమ్మెల్యే గి డ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ మండలంలో అధికారులందరినీ సమన్వయ పరుచుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీసీ అధ్యక్షులు పోలపర్తి గోవిందరావు, ఎస్టి శివ అధ్యక్షుడు సోమ చిట్టిబాబు మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు కీముడు కళ్యాణం పలువురు ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటారం పీహెచ్సీకి ఇన్వెటర్, బెడ్లు ఐటిడిఏ పిఓ పంపిణీ వైద్యాధికారి సిహెచ్ భాగ్యలక్ష్మి




కొయ్యూరు అల్లూరు జిల్లా **(అఖండ భూమి)**

కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పాడేరు ఐటీడీఏప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఇన్వర్టర్ బెడ్లు సమకూర్చారని వైద్యాధికారి సిహెచ్ భాగ్యలక్ష్మి తెలిపారు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ మండల పర్యటనలో భాగంగా ఈనెల 24న కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు వైద్యాధికారి భాగ్యలక్ష్మి. హాస్పిటల్ లో రోగులకు బెడ్లు లేకపోవడం ఇన్వెటర్ పనిచేయకపోవడం, మినరల్ వాటర్ ప్లాంట్ మూలక చేరడం వంటితీసుకువెళ్లడంతో తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి రెండు రోజుల్లోనే పంపిణీ చేస్తామని ప్రకటించారన్నారు చెప్పిన విధంగా రెండు రోజుల్లోనే ఆస్పత్రికి ఎనిమిది బెడ్లు ఇన్వెటర్ పంపించారని తెలిపారు అలాగే వాటర్ మినరల్ ప్లాంట్ మరమ్మత్తులు త్వరలోనే చేయించడం జరుగుతుందని తెలిపారు అన్నారు పి హెచ్ సి సిబ్బంది సమీప గ్రామాల ప్రజలు ఐటిడీపీఓ కు ధన్యవాదాలు తెలిపారు అన్నారు

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో బుధవారం ఇక్కడి మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా సురేంద్ర విధులు చేపట్టి నియమితులు కావడం జరిగింది. నూతన పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ను పలువురు అధికారులు, మున్సిపల్ అధికారులు సాదరమైన ఆహ్వానంతో మొదట పుష్పగుచ్చాలు అందించి పూల మాలలతో శుభాకాంక్షలు తెలియజేయడం వంటివి తెలపడం వంటివి జరిగింది. ఈ సందర్భంగా విధుల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శెట్టిబలిజ సంఘీయులు సన్మాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలి..

ముమ్మిడివరం **(అఖండ భూమి)**






కాకినాడ జిల్లా తాళ్ళరేవు సూర్యభాస్కర కళ్యాణ మండపంలో ఆదివారం తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సంఘీయులు అదర్యంలో జరగబోయే సన్మాన కార్యక్రమమునకు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, శెట్టి బలిజ సామాజిక ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని పెద్దలు పిలుపునిచ్చారు. ఈ సన్మాన సభలో భారి మెజారిటీ తేడాతో విజయాన్ని సాధించిన నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్, ఎంపీ హరీష్ మాధుర్ లకు ఘన సత్కార కార్యక్రమం జరుగుతుందని మీడియా ద్వార తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి శెట్టిబలిజ సంఘీయులు కట్టా త్రిమూర్తులు, గంజా సూరిబాబు, పిల్లి సత్తిబాబు, టేకుమూడి సత్యనారాయణ, కాదా కృష్ణ, మేడిశెట్టి గోపాలం తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల వారికి తీపికబురు -ఎమ్మెల్యే గొల్లపల్లి

. యానాం**(అఖండ భూమి)**



యానంలో 1996 సంవత్సరంలో సంభవించిన భారీ తూఫాన్ కారణంగా అప్పట్లో ఎస్సీలకు పక్కా-ఇళ్లు నిర్మాణం కోసం ఆదిద్రావిడ శాఖ ద్వారా సుమారు 28 యేళ్ల క్రితం 35 వేలు గృహ నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగింది.సుమారు 250 కుటుంబాలకి పైగా ఉన్నారని ప్రస్తుతం అన్ని ఇళ్లు కూడా శిథిల వ్యవస్థలో ఉండటం మరోప్రక్క కొన్ని వర్షాలు అధికంగా కురవడం వల్ల నేలమట్టం అవ్వడం కూడా జరిగింది.ఈ విషయంపై యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ గత అసెంబ్లీ సమావేశాలు భాగంగా ఎస్సీలకు ఇచ్చిన 35 వేలు స్కీమ్ యొక్క ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేసి వారికి నూతన స్కీమ్ లో వారిని చేర్చి 5 లక్షలు రూపాయలు గృహనిర్మాణ ఋణం మంజూరు చేయాలని డిమాండు చేయడం జరిగింది.ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో గొల్లపల్లి ప్రశ్నించడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం స్పందించి ఎస్సీలకు ఋణాలు మంజూరు చేసే దిశ గా పనులు వేగవంతం చేయడం జరుగుతుందని అతి త్వరలోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి గృహనిర్మాణ రుణాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆరోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి.

## రోజుకు సరాసరిగా 150 జ్వరాల కేసు లు నమోదవుతున్నాయని, క్షేత్రస్థాయిలోనే చికిత్సలు అందిస్తున్నాం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్....



అమలాపురం **(అఖండ భూమి)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీ గా వ్యాధుల ప్రొఫైల్ ను సమ ర్పించాలని జిల్లా కలెక్టర్ వైద్యా ధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమ లాపురం కలెక్టరేట్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పీహెచ్సీలు సిహెచ్సిలు వారీగా సాధారణంగా నమోదవుతున్న వ్యాధుల వివరాలను సంబంధి త వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ప్రబలుతు న్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల లో రోజుకు ఎన్ని జ్వరాల కేసు లు నమోదు అవుతున్నాయి? ప్రైవేటు ఆసుపత్రిలో నమోదైన కేసుల వివరాలను పీహెచ్సీలకు ఎవరు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యం లో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర బాధితులకు చికిత్స అందించడం ద్వారా వైరల్ జ్వరాల వ్యాప్తిని అడ్డ కోవాలన్నారు.జ్వరాలు ఎక్కువ గా ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి మెడికల్ క్యాంపులను నిర్వహించి జ్వర పీడితులకు చికిత్స అందించాలన్నారు.జిల్లా లోని ప్రైవేటు ఆసుపత్రులకు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్ లను ట్యాగ్ చేసి జ్వర పీడితులు,సీజనల్ వ్యాధుల బారిన పడిన వారి వివరాలను రోజువారీగా సేకరించాలన్నారు.మూడు రోజుల్లోగా పీహెచ్సీల వారీగా ఆయా ప్రాంతాలలో నమోదవు తున్న వ్యాధుల ప్రొఫైల్ ను కలెక్టరేట్కు సమర్పించాలన్నా రు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర మందులు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రభలే అంటువ్యాధులు అనవసర మైన నీటి నిల్వల వల్ల దోమలు ఉత్పన్నమై వాటిద్వారా ప్రబలే మలేరియా డెంగ్యూ జ్వరము లు ప్రబలకుండా



ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తీసు కోవలసిన ముందస్తు జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు.రాజోలు సిహెచ్సీ లో డయాలసిస్ కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించేందు కు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో రెవిన్యూ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నా రు.జిల్లా వ్యాప్తంగా రోజుకు సరాసరిగా 150 జ్వరాల కేసు లు నమోదవుతున్నాయని, క్షేత్రస్థాయిలోనే చికిత్సలు అందిస్తున్నామని హై ఫీవర్ ఉన్న కేసులను పీహెచ్సీలు సిహెచ్ లకు రిఫర్ చేస్తున్నామ ని వైద్యాధికారులు కలెక్టర్ కి తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు ఈ సంవత్సరంలో 61 డెంగ్యూ కేసులు నమోదయ్యా యని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ దుర్గారావు,డి సి హెచ్ ఎస్ కార్తీక్, డాక్టర్ సుమలత , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి.మల్లవరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాలపళ్ళు మొక్కలను నాటిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు

తాళ్లరేవు **(అఖండ భూమి)**
కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి.మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ బళ్ళ చిరంజీవి ఆధ్వర్యంలో వివిధ రకాలపళ్ళు మొక్కలను పాఠశాల ప్రాంగణంలో నాటారు





ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధూళిపూడి బాబి మాట్లాడుతూ మొక్కలను పిల్లలకు దత్తత ఇచ్చి వాటి సంరక్షణ బాధ్యత అలవాటు చెయ్యాలని ఉ పాధ్యాయుని-ఉపాధ్యాయులను కోరారు, అదేవిధంగా పాఠశాల కు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు స్తానిక ఓయన్జిసి సహకారం తీసుకుంటామని ఈ సందర్భంగా బాబి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ(బాబి) గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,పి.ఇ.టి రాజేశ్వరి,స్కూల్ కమిటీ సభ్యురాలు పేరాబత్తుల ప్రసన్న,దున్నా సుబ్రహ్మణ్యం,నిమ్మకాయల మూర్తి, నేతల నాగార్జున,దున్నా బుజ్జి,నేతల చంటి,ఆనాల పాపారావు,దున్నా మహేంద్ర,చింతపల్లి అప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జలం కాదు గరళం బాబోయ్..!





**పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన వాటర్ ప్లాంట్లు**

**అనుమతులు లేవు.. తనిఖీలు అసలే లేవు**

**యర్రగొండపాలెం లో ఎక్కువ సంఖ్యలో వాటర్ ప్లాంట్లు**

**ప్యూరిఫైడ్ వాటర్న అనారోగ్యం..!**

**డబ్బా నిండా రోగాలు ప్రజలకు పంచుతున్న కల్తీ నీరు**



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
ప్రస్తుత జీవనశైలిలో ప్రజలందరూ ప్యూరి ఫైడ్ వాటర్ తాగడానికే మక్కువ చూపిస్తున్నారు.. ఆరోగ్యం కోసమని తాగుతున్న ఈ వాటర్ తర్వాత రోజుల్లో అనారోగ్యాల బారిన పడేలా చేస్తోంది.. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్ లు పుట్టుకొచ్చాయి.. జన నివాసాల మధ్య వేల ఫీట్ల బోర్లు వేసి ఏ మాత్రం నిబంధనలు పాటించకుండా ప్లాంట్లు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.. ప్యూరిఫైడ్ వాటర్ పేరిట తూతూ



మంత్రంగా బోరు నీటిలో కొన్ని కెమికల్స్ కలిపి అపరిశుభ్రమైన క్యాన్లు, ట్యాంకుల్లో నీరు సరఫరా చేస్తున్నారు. విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులకు తాగునీరు ప్రధాన కారణంగా ఉంది.. ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్యూరిఫైడ్ నీటి వినియోగం పెరిగిపోయింది. సిటీ, పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా అంతటా డబ్బా నీటిని వినియోగిస్తున్నారు. ఏ చిన్న శుభకార్యం జరిగినా డబ్బాలు డబ్బాలు తెప్పించి వచ్చిన ప్రతి ఒక్కరికి తాగిస్తున్నారు.. యర్రగొండపాలెం నియెజక వర్గాలు లో వేల సంఖ్యలో పుట్టగొడుగుల్లా వెలిసిన వాటర్ ప్లాంట్లకు సరైన అనుమతులు లేవు.. వీటిలో చాలా వరకు కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదు. రోగాల విజృంభనకు ప్రధాన కారణమైన వీటిని తనిఖీలు చేసే వ్యవస్థ కూడా లేదు.. దీంతో మినరల్, ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో డబ్బా నిండా రోగాలను ప్రజలకు పంచుతున్నారు..

జిల్లాలో ఎక్కడ చూసినా 20 లీటర్ల క్యాన్ల నీటి వినియోగం విచ్చలవిడిగా జరుగుతోంది. ఈ నీరు లేకపోతే రోజు గడవదు అన్నట్లు తయారైంది. పరిస్థితి. వాటర్ ప్లాంట్ల వద్ద క్యాన్లతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు కనిపించడం సాధారణంగా మారింది. రూ.10,15 ఇంటికి చేరవేస్తే రూ.20 చొప్పున 20 లీటర్లకు వసూలు చేస్తున్నారు. కొందరు పేర్లు పెట్టి డబ్బా నీటిని విక్రయిస్తే మరి కొందరు మాత్రం ఎలాంటి పేర్లు లేకుండా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మేలుకోనపోతే ప్రజలు మరింత సీజనల్ వ్యాధి బారిన పడటం ఖాయం.

# అన్నదాత సుఖీభవ...

## క్యాంటీన్లో రోజుకి 200 మందికి పైగా భోజనం చేస్తున్నారు -కమిటీ సభ్యులు







(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**
పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు కు విశేష ఆదరణ లభిస్తోందని, సేవ భావంతో ఏర్పాటు చేస్తున్న ఈ అన్నా క్యాంటీన్లకు ప్రజల నుండి విశేష స్పందన కనిపిస్తోందని పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. క్యాంటీన్లో రోజుకి 200 మందికి పైగా భోజనం చేస్తున్నట్లుగా కమిటీ సభ్యులు తెలియజేశారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రంలో వివిధ చోట్ల నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సౌకర్యం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క అన్న క్యాంటీన్ నూతన భవనం ప్రారంభోత్సవం కొరకై సిద్ధంగా ఉంది. అయితే ప్రస్తుతం ఇక్కడి నర్సీపట్నంలో అవలంబిస్తున్న రూ 2 ల పథకం భోజన పథకం కార్యక్రమం నిర్వహణ బాధ్యతగా స్థానిక అధ్యక్షులు రాష్ట్ర స్పీకర్ అధ్యక్షులు చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండడం జరుగుతుంది. అయితే ఎన్నికలు ముందు నుండి పేదలు ఆకలి తీర్చే ఈ బృహత్ప్రకర కార్యక్రమాన్ని సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కొనసాగిస్తుండటం పట్ల సర్వత్ర ప్రజలంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి అన్న క్యాంటీన్ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి పక్కన గల చింతపల్లి రోడ్డు ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ కేవలం రూ 2 ల తోనే దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇక్కడ ప్రతిరోజు అన్న క్యాంటీన్ సేవలతో 200 పైగానే పేదల ఆకలి తీర్చే వారిగా కనిపిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ గల అన్న క్యాంటీన్ సేవలు దూర ప్రయాణాలు చేసే వారికి పక్కనే గల ఏరియా ఆసుపత్రికి పనుల నిమిత్తం వచ్చేవారికి, ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రతిరోజు కూలి పనుల నిమిత్తం నర్సీపట్నం వచ్చేవారు అధికంగా ఉ ంటుంటారు. అయితే పట్టణంలో పని దొరికిన-దొరకకపోయినా అన్న క్యాంటీన్ వీరికి మాత్రం అండగా ఉంటుందని ఇక్కడకు వచ్చే వారంతా చెపుతుండటం విశేషం. ముఖ్యంగా వృద్ధులు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేసేవారిగా కనిపిస్తున్నారు. తమ ఆకలని తీరుస్తున్న ఈ కార్యక్రమ నిర్వాహకులు అయ్యన్నపాత్రుడు గారు వారి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని దీవెనలు దీవిస్తూనే అన్నదాత సుఖీభవ అని కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలువాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ ఆదర్శ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను చదవాలని సూచించారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాఠశాలలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదాశివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎం ఈ ఓ యోసేఫ్, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు భానుమతి,రాజశేఖర్, లింగమయ్య పాల్గొన్నారు.

## వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకొని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించి మండలంలోని విద్యార్థులందరు షెడ్యూల్ ప్రకారం వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జడ్పీ సీఈఓ చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, ఎంఈఓ పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

## వై ఆర్ జీ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. దోమకొండ సీ హెచ్ సీ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు తీవ్రమైతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం డీ ఆర్ పీ సుధాకర్ మాట్లాడుతూ... హెచ్ఐవి, టీబీ, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. అవగాహన, జాగ్రత్తలతోనే హెచ్ఐవి, టిబి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో 60 మందికి రక్త పరీక్షలు చేశారు. పలువురికి స్థానిక పల్లె దావఖానాలో మందులను అందించారు. కార్యక్రమంలో పీ హెచ్ సీ వైద్యురాలు భానుప్రియ, పల్లె దావఖాన ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, లింకు వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు బాలకిషన్, శివరాం, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ కు జాతీయ సేవా పురస్కారం.

ఏటూరునాగారం, **(అఖండ భూమి)**




ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ మథర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం అందుకున్నారు. విజయవాడ హనుమంతరాయ పౌర గ్రంథాలయంలో మథర్ సర్వీస్ సొసైటీ రెండవ, వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా మరియు ఇతర రాష్ట్రాలలో కళా, సాంస్కృతిక మరియు సేవా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి వివిధ పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారంకు చెందిన హన్మకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్, మోటివేటర్, యువనేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ కు మథర్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాదరావు , అతిథులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ దాసు, మనం ఫౌండేషన్ ఫౌండర్ చక్రవర్తి, హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి) వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబులు చేతుల మీదుగా మథర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను పలువురు మిత్రులు ,శ్రేయోభిలాషులు అభినందించారు.

## హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు

కామారెడ్డి **(అఖండ భూమి)**
పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో గల ఓపి, రక్త పరీక్షల ల్యాబ్ మరియు ఫార్మసీ సంబంధించిన వాటిని తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు వివరాలపై వాకబు చేసి ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజలపై సీజనల్ వ్యాధులు ప్రభావం అధికంగా చూపుతాయని జ్వర పీడిత సర్వే పగడ్బందీగా నిర్వహించి సీజనల్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు, %మీానూ%, ఏఎన్ఎం మరియు ఆశాలు ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.
జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆకస్మిక అతనికి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**




హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో గల ఓపి, రక్త పరీక్షల ల్యాబ్ మరియు ఫార్మసీ సంబంధించిన వాటిని తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు వివరాలపై వాకబు చేసి ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజలపై సీజనల్ వ్యాధులు ప్రభావం అధికంగా చూపుతాయని జ్వర పీడిత సర్వే పగడ్బందీగా నిర్వహించి సీజనల్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం మరియు ఆశాలు ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న మన్నే శ్రీనివాసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి
**(అఖండ భూమి)**
కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలంలోని అహ్మద్ కళాశాలలో ఉపాధ్యాలుగా పనిచేస్తున్న మన్నే శ్రీనివాసులు ఆంగ్ల విభా గంలో పీహెచ్ డాక్టరేట్ పట్టా పొందారు. కామారెడ్డి కి చెందిన మన్నే శ్రీనివాసులు సన్రైజ్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభా గంలో డాక్టరేట్ పట్టా సాధించారు. "ది స్టడీ ఆన్ ముల్క ఆనంద్ కాంట్రిబ్యూషన్ టూ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ " అనే అంశంపై డాక్టర్ లోకేష్ సింగ్ పర్యవేక్షణ లో పరిశోధనలు చేసి యూనివర్సిటీలో సమర్పించారు .వాటిని పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు అతని కి పీహెచ్డీ ప్రధానం చేశారు. తనకు డాక్టరేట్ రావడానికి పూర్తి సహకారం అందించిన యూనివర్సిటీ అధికారులు మరియు కుటుంబ సభ్యులకు, గురువులకు, మిత్రులకు ఎంతో రుణపడి ఉంటానాని ఈ సందర్భంగా మన్నే శ్రీనివాసులు చెప్పారు. ఆంగ్ల విభా గంలో డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు,కళాశాల సిబ్బంది శ్రీనివాస్ ని అభినందించారు.

## సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




సూర్యాపేట,**(అఖండ భూమి)**
విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడం తో పాటు విద్యాశాఖ లో విలీనం చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష విభాగం విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాల తో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రములో 22 వేల మంది జెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు . సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలోఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సయ్యద్, కార్యదర్శి రాంబాబు, గగులోతు చిన్న, ఐఆర్ పిలు, టుటిఐలు, ఎల్ డి లు, ఎంఎస్ లు పిటిఐ లు పాల్గొన్నారు.

## నూతన కోర్టు భవనములకు భూమి పూజ - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



కొత్తగూడెం ప్రతినిధి **(అఖండ భూమి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవనముల సముదాయంలో నూతనంగా రాబోయే అదనపు జిల్లా కోర్టులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ భూమిపుజ చేశారు.ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్టు,ఫ్యామిలీ కోర్టులు వస్తున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గొల్లపూడి భానుమతి, బత్తుల రామారావు,ఏ. సుచరిత,పి సాయి శ్రీ,వి శివ నాయక్,కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు,ఎమ్మెస్సార్ రవిచంద్ర,దూదిపాల రవికుమార్,సాదిక్ పాషా, ఎన్ ప్రతిభ గవర్నమెంట్ ప్లీడర్ పలివెల గణేష్ బాబు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్స్ వెలగల నాగిరెడ్డి,రావి విజయకుమార్, పి.వి.డి.లక్ష్మి,ఏపీపీవోలు ఎన్.లావణ్య, బి.విశ్వశాంతి నాగలక్ష్మి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఊటుకూరు పురుషోత్తమరావు, పట్టుపల్లి నిరంజన్ రావు న్యాయవాదులు వైవి రామారావు,జీవీకే మనోహర్రావు,కటికం పుల్లయ్య,అనుబ్రోలు రాంప్రసాదరావు,పి నాగేశ్వరరావు,ఉప్పుశెట్టి సునీల్, జియా వుల్హాసన్ అడపాల పార్వతి,మల్లెల ఉషారాణి, పర్వీన్ సవిత,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గిడుగు తెలుగు భాషకు గొడుగు

## కవి,లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

అమృతం మన తెలుగు తేనెలొలుకు తియ్యదనం మన తెలుగుఅమ్మ మొదటి గురువు.అమ్మ ద్వారానే బిడ్డ ప్రేమను పొంది చిలిపి చిలిపి మాటలతో బాష నేర్చు కుంటాడు అలా మాతృ భాష .ఈ రోజు తెలుగు భాష దినోత్సవం. ప్రపంచంలో వెయి ల భాషలు ఉన్నాయి. మనదే శం లోను అనేక భాషలు ఉన్నా యి.గిరిజన,గోండు,ప్రత్యేక తెగలకు ప్రత్యేక బాషలు ఉన్నాయి.భారత రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో 22 భాషలు గుర్తింపు పొందాయి. తెలుగు భాష అభివృద్ధికి కామారెడ్డి పట్టణంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన వైద్య శేషారావు బోధనా వృత్తి ప్రకారం రాజనీతి శాస్త్రం చదివి రాజనీతిశాస్త్రంబోధిస్తున్నప్పటికీ తెలుగు అంటే ప్రీతితో తెలు గు భాష అభ్యున్నతికి నిరంత రం కృషి చేస్తున్నాడు ప్రస్తుతం కామరెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల లో పని చేస్తూ, ఇటు తెలుగు భాష అటు వృత్తి రెండు కళ్ళ లాగా కోనసాగు తున్నారు. ఇంటర్ చదువు తున్నప్పుడు నుంచి కవితలు రాయడం ఆయన నైజంగా మార్చుకు న్నాడు. కవి గాంచని చోటు లేదంటూ ఆయన ప్రజల వైరాగ్యంనుంచి బయటకు తీసుకురాగల నిహారిక, ప్రకృతి ని,కనువిందు చేయాలన్న బైరాగి, శృంగార రసం నుంచి భయానకం నవరసాలు తన అక్షరం ద్వారా ప్రతిబింబించే విధంగా తనలోని భావాలను సమాజ సమస్యలను పత్రికల ద్వారా సామాజిక మధ్యమాల ద్వారా ప్రయత్నం కొనసాగిస్తు న్నారు. కళాశాల మ్యాగ్జిన్ బాస్వాతి, సోషల్ సైన్స్ ఫోరం, ఎకనామికల్ ఫోరం అనేక వ్యాసాలు రాశారు. కళాశాల స్థాయిలో వ్యాసరచన వకృత్వ పు పోటీలలో తన ప్రతి భను చాటారు. వయోజనవిద్య బోధకునిగా గ్రామంలోని నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీ ర్చిదిద్దడం పై పాటలునాటికలు రాసి జిల్లా స్థాయిలో ఉత్తమ గే యరచయితగాఎంపికయ్యారు.అక్షరాస్యత వయోజన పుస్త కానికి జానపద గేయాలు రాశా రు.స్పందన షీ టీం, ఎన్నికల

ముచ్చట్లు ,స్పందన అనే కవిత సంపూర్తిలు రాసారు. వివిధ సంకలనల లోకవితలు రాశారు కామారెడ్డి లోని జా తీయ సాహిత్య పరిషత్ ,హిత సాహితీ తెలంగాణ రచయితల సంఘం ఎన్నికలముచ్చట్లుము దలగు సాహితి సంస్థల్లో క్రియా శీలంగా పాల్గొని సాహితి సేవచే స్తున్నారు అమ్మ ఒడి నిత్య చై చైతన్య శైలి హరితహారం,చెట్లు అందుకే ప్రేమించు ,నీటిబొట్టు అల్లా ప్రేమ అంగన్వాడి అభల ఎన్నికల ముచ్చట్లు ఆధ్యాత్మిక విషయాలు మహనీయులవ్యక్తి త్వాలపై ఆశు కవిత్వం రాసారు

నేటినిజం,ప్రజాకలం,జనదీపిక,దిన,వార పత్రికలకు ర చనలు పంపుతారు. దాదాపు 50 వివి ధ రచయితల పుస్తకాలను కవి తాసంపుటిలను సమీక్షచేశారు.

వివిధ సంకలనలలో కూడా కవితలుపి.

వి ,అమ్మ,వేంకటేశ్వరునికిహారాలు ,ఎన్నిల్లముచ్చట్లుకరోనాసమయంలోప్రజలను జాగ్రత్తపరిచే కవితలనురాశారు ఫేస్బుక్, వాట్సప్ వేదికలుగా ని ర్వహించబడుతున్న శ్రీ శ్రీ కళా వేదిక, మహతి సాహితీ సంఘం, గౌతమేశ్వరి సాహితి సంస్థ ,దర్పణం సాహితి వేదిక మంజీరా రచయితల సంఘం ఎన్నిళ్లముచ్చట్లు,తెరవే,తెరసం మొదలగు వేదికల ద్వారా 500 కవితలకు పైగా రాశారు. కనీసం వారానికి మూడు కవితల చొప్పున రాస్తునే ఉన్నారు.చాలమంది నా తెలుగును చూసి తెలుగు లెక్చరర్ గా భ్రమపడతారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా కామారెడ్డి జిల్లా కేంద్రం లో నిర్వహించిన హరితహారం కాళోజి,సినారె జయంతులు మొదలగు వాటిలో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినారు ఓటు విలువను




తెలిపే ఎన్నికలముచ్చట్లు పుస్తకాన్ని రాసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరింప చేశారు.ప్రపంచ నీటిదినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జలమండలి గాంధీ గ్లోబల్ టెన్ట్ ఆధ్వర్యం లోనిర్వహించినపోటీల్లో ఉత్త మ ప్రతిభను కనబరిచి సన్మా నం పొందారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని మూడు వెల నగదు మరియు ప్రత్యేక సన్మానాన్ని పొందారు. సుధాత్రి తెలంగాణ సాహితీ సాంస్కృ తిక సంస్థ 2022 లో బాసరలో నిర్వహించిన కార్య క్రమంలో ఉపా ధ్యాయ రత్న అవార్డు మరియు ప్రముఖ సాహిత్య సంస్థ పుడమి వారిచే హైద రాబాదులో రమణా చారి చేతుల మీదుగా ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డును అందు కున్నారు. విద్యార్థుల చేత అనేకమార్లు ఉత్తమ ఉపాధ్యా యుడుగాసన్మానాలుపొందినారు.వేదిక ఏదైనా దాన్ని నిర్వ హించుటలో ఉత్తమ వ్యాఖ్యా నం చేసి పలు వురు ప్రశంసలు పొందారు. పదవీ విరమణ చేసిన వారియొక్క వ్యక్తిత్వాన్ని ప్రముఖుల వ్యక్తి త్వాన్ని కవిత రూపంలో వ్యక్తం చేస్తారు 50 కవితలు వరకు రా శారు తన ప్రోత్సహంతో భార్య ఉమారాణి అంగన్వాడీ టీచర్ చేస్తూ మహి ళా సమస్యలపై చి న్న చిన్న కవితాలు రాస్తున్నారు. తాను 30 సంవత్సరాలు పైగా బోధనా వృత్తిలోరాణిస్తున్నారు ప్రభు త్వ అధ్య పాకుడిగా పని చేస్తూసామాజిక సమస్యల పైస్పందిస్తూ కవితలు రాస్తు న్నారు.ప్రపంచంలోని చాలా అభివృద్ధి చెందిన దేశాలు జర్మనీ జపాన్ కొరియా ఫ్రాన్స్ లాంటి దేశాలు వారి మాతృ బా షలోనే విద్యను అందిస్తున్నా యి. తెలుగు మాట్లాడడం తెలుగు తెలుగు మీడియం లోచదవడం చులకన భావిస్తు న్నారు.జస్టిస్ రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు లాంటి వ్యక్తులు తెలుగు మీడియంలో చదివిన వారే అమ్మను మించిన దైవం లేదు అమ్మ బాషకు మించిన భాషలేదు.ఒకప్పుడు ఇటాలి యన్ ఆఫ్ ఈస్ట్ గా మరియు బ్రౌన్ ద్వారా చేత గుర్తించ బడి0 మనతెలుగుపరిరక్షణ బాధ్యత ఇంటి నుండే మొదలు కావాలి. ఈరోజుల్లో ఇంగ్లీష్ మీ డియం మోజులోతెలుగురాయ డం చదవడంలో స్పష్టత కొరవ డింది. ప్రతి ఒక్కరు తెలుగు బా ష పట్ల ఉన్న చులకన భావా న్ని తొలగించుకోవాలి. కనీసం పదవ తరగతి వరకు తెలుగు బోధనం తప్పనిసరి చేయాలి. అంతేకాకుండా పోటీ పరీక్షల్లో ప్రోత్సాహక మార్కులుఇవ్వాలి మనం కళ్ళు తెరవకపోతే మన ముందేమనతెలుగుపల్చబడుతుంది. అందుకే తెలుగువారిగా తెలుగునుప్రోత్సహిద్దాం! పరిర క్షిద్దాం!!అయితే చార్లెస్ జెడ్ అనే మానసిక శాస్త్రవేత్త తను ప్రతిపాదించిన సామాన్యకరణ సూత్ర %శీ% ప్రతి పాదించారు.ఒక్క బాష సూత్రాలుమరోబాషనేర్చు కోవడానికి సులభం అవుతు ది.తెలుగు ను బాధ్యతగానేర్చు కుందాం.దానితో పాటు ఇంగ్లీష్ నేర్చుకుందాం.తెలుగు తెగలు కాదు అది ఒక వెలుగు.కొన్ని శబ్దాలు ,ఉచ్ఛరణలు ఆరోగ్యా నికి మేలు కల్పించి ఏ భాషలో లేని అవాదన ప్రక్రియ లు మన బాష సొంతం ఇద్దరు తమిళు లు,ఇద్దరు కన్నడిగులు కలిసిన వారి.మాతృభాషలో మాట్లాడు కుంటారు.తెలుగువారుమాత్రం వచ్చి రాని ఆంగ్లం మాట్లా డుతున్నారు.సముద్రమంత భావగర్భం ఉన్న బాష మనది. తేనెలొలుకుతెలుగు,మకారందం బాష తెలుగు వారిగా నే కాకుండా మాండలికం ఏది అయిన పసిపిల్లలకు ప్రేమతో నేర్పుదాం.బాష అస్తిత్వ ప్రతీక ప్రతి ఒక్కరు బాధ్యతతో తెలు గు నేర్పుదాం,మన భాషలోనే మాట్లాడుదాం.లేకుంటే పెద్దప్ర మాదం లో పడేటట్లు ఉంది.

# మహిళలపై జరుగుతున్నలైంగిక దాడులను అరికట్టాలి.

## మద్యం మత్తు పదార్థాలను నిషేధించాలి.

సూర్యాపేట,**(అఖండ భూమి)**

దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, మద్యం మత్తు పదార్థాలను నిషేధించాలని నిరసిస్తూ పిఓడబ్ల్యు, పిడిఎస్యు ఆధ్వర్యంలో 60 ఫీట్ల రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చాక దేశంలో రోజురోజుకు మహిళల పైన అత్యాచారాలు పెరుగుతున్నాయని,మహిళలు ఎక్కడ జీవించలేని అభద్రతలో ఉన్నారని అన్నారు.మహిళలు సమాజంలో బయటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు.అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచి నప్పుడే అసలైన స్వాతంత్రం అని గాంధీ అన్నాడు,కానీ ఈరోజు పట్ట పగలు ఆడపిల్లలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఉంది అన్నారు.ఈ దేశంలో ఎక్కడ చూసినా వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు అత్యాచారాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.




అదేవిధంగా రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది, దీనంతటి కారణము మద్యం,మత్తు పదార్థాలని అన్నారు. యువత మద్యం మత్తు పదార్థాలకు బానిసై విచక్షణ కోల్పోయి వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్లకే తెలియకుండా వయసు సంబంధం లేకుండా మహిళల పైన అత్యాచారాలకు పాల్పడుతున్నారని అన్నారు. అదేవిధంగా మహిళలను అత్యాచారం చేసిన ఇబ్బందులకు గురి చేసిన పడే శిక్షలు సరిగ్గా అమలు కాకపోవడం వల్ల అత్యాచారాలు పెరుగుతున్నాయి అని అన్నారు.దేశంలో,రాష్ట్రంలో మద్యం మత్తు పదార్థాలను నిషేధించి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలపై అత్యాచారాలు జరగకుండా కఠినమైన శిక్షలు వేసే కొత్త తరహా చట్టాలు రావాలని శిక్షలు చూస్తే తప్పు చేసేవాళ్లు భయపడి,తప్పు చేయాలనే ఆలోచనే రాకుండా ఉండాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, పిడిఎస్యు నాయకులు విజయ్, ప్రవీణ్, పిఓడబ్ల్యు హుజూర్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి,పావని, సంతోషి మాత,సయ్యద్ రేష్మ, ఎల్లమ్మ, నాగమ్మ, పద్మ, కల్పన, రేణుక,ఉమ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి, నిమజ్జన ర్యాలీ లకు డిజే అనుమతి లేదు



## -దోమకొండ మండలంలోని డీజే నిర్వాహకుల బైండోవర్

కామారెడ్డి **(అఖండ భూమి)**

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలనీ, నిమజ్జన ర్యాలీ లకు డిజే అనుమతి లేదు అని రాబోయే వినాయక చవితి పురస్కరించుకుని దోమకొండ ఎస్ ఐ బుధవారం రోజు మండలంలోని సంగమేశ్వర్, గొట్టిముక్కుల గ్రామాలకు చెందిన యువకులు, వినాయక మండపాల నిర్వాహకులతో ఆయా గ్రామాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు, వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీస్ స్టేషన్లో ముందస్తు సమాచారం అందించాలని, నిర్వాహకులు మండపాల నిర్వహణలో బాధ్యతగా ఉండాలని, మండపాల దగ్గర కరెంట్ విషయంలో అనుమతులు పొంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనానికి డిజె లకు అనుమతి లేదని తెలిపినారు, బుధవారం రోజు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 18 మంది డీజే ఆపరేటర్స్ కు దోమకొండ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించి ముందస్తుగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడమైనది అని దోమకొండ ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు

# ఓటరు జాబితా తయారీకి అన్ని పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

నూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించడం మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్డీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కిరణ్, మహమ్మద్ సర్వర్, బిజెపి పార్టీ నుండి వేణు, సంతోష్ రెడ్డి, ఏఐఎంఐఎం జఫర్ ఖాన్, టిడిపి కసిమాలి, బీఎస్పీ హరిలాల్, ఆమ్ ఆద్మీ పార్టీ లాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తరిస్తున్న విష జ్వరాపాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి- వెంకట్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**

జిల్లాలో విస్తరిస్తున్న విషజ్వరాలు డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవసరమైన చికిత్స లు ప్రభుత్వం తక్షణమే అందించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్ గున్యాతో పాటు. విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని. గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచానపడుతున్నాయని. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా వున్నదని. ముఖ్యంగా గ్రామపంచాయితీల్లో సరిపడా గ్రామ పంచాయతీ వర్కర్స్ లేక పోవడం వల్ల పారిశుద్ధ్యం లోపించడం వల్ల పరిస్తితి ఇంకా తీవ్రంగా మారిందని ఆరోపించారు. గత 10 రోజుల నుండి పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని. ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా వున్నాయని. డెంగ్యూ, విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైనన్ని మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్య పరికరాలు లేవని. హాస్పటల్స్ రోగులతో నిండిపోతున్నాయని. చాలా చోట్ల ప్లేట్లెట్స్ నిర్ణయించే పరికరాలు అందుబాటులో లేవని. దీంతో పేద, మధ్య తరగతి రోగులు ప్రయివేటు హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారన్నారు. అవసరంలేని వైద్య పరీక్షలు, బెడ్ఛార్జీలు, ఇతర ఛార్జీల పేరుతో రోగులను దోపిడీకి గురిచేస్తున్నారు

# అమృతం మన తెలుగు తేనెలొలుకు తియ్యదనం మన తెలుగు.




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

అమ్మ మొదటి గురువు.అమ్మ ద్వారానే బిడ్డ ప్రేమను పొంది చిలిపి చిలిపి మాటలతో బాష నేర్చు కుంటాడు అలా మాతృ భాష .ఈ రోజు తెలుగు భాష దినోత్సవం. ప్రపంచంలో వెయి ల భాషలు ఉ న్నాయి. మనదే శం లోను అనేక భాషలు ఉన్నా యి.గిరిజన,గోండు,ప్రత్యేక తెగలకు ప్రత్యేక బాషలు ఉన్నాయి.భారత రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో 22 భాషలు గుర్తింపు పొందాయి. తెలుగు భాష అభివృద్ధికి కామారెడ్డి పట్టణంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన వైద్య శేషారావు బోధనా వృత్తి ప్రకారం రాజనీతి శాస్త్రం చదివి రాజనీతిశాస్త్రంబోధిస్తున్నప్పటికీ తెలుగు అంటే ప్రీతితో తెలు గు భాష అభ్యున్నతికి నిరంత రం కృషి చేస్తున్నాడు ప్రస్తుతం కామరెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల లో పని చేస్తూ, ఇటు తెలుగు భాష అటు వృత్తి రెండు కళ్ళ లాగా కోనసాగు తున్నారు. ఇంటర్ చదువు తున్నప్పుడు నుంచి కవితలు రాయడం ఆయన నైజంగా మార్చుకు న్నాడు. కవి గాంచని చోటు లేదంటూ ఆయన ప్రజల వైరాగ్యంనుంచి బయటకు తీసుకురాగల నిహారిక, ప్రకృతి ని,కనువిందు చేయాలన్న బైరాగి, శృంగార రసం నుంచి భయానకం నవరసాలు తన అక్షరం ద్వారా ప్రతిబింబించే విధంగా తనలోని భావాలను సమాజ సమస్యలను పత్రికల ద్వారా సామాజిక మధ్యమాల ద్వారా ప్రయత్నం కొనసాగిస్తు న్నారు. కళాశాల మ్యాగ్జిన్ బాస్వాతి, సోషల్ సైన్స్ ఫోరం, ఎకనామికల్ ఫోరం అనేక వ్యాసాలు రాశారు. కళాశాల స్థాయిలో వ్యాసరచన వక్తృత్వ పు పోటీలలో తన ప్రతి భను చాటారు. వయోజనవిద్య బోధకునిగా గ్రామంలోని నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీ ర్చిదిద్దడం పై పాటలునాటికలు రాసి జిల్లా స్థాయిలో ఉత్తమ గే యరచయితగాఎంపికయ్యారు.అక్షరాస్యత వయోజన పుస్త కానికి జానపద గేయాలు రాశా రు.స్పందన షీ టీం, ఎన్నికల ముచ్చట్లు ,స్పందన అనే కవిత సంపూర్తిలు రాసారు. వివిధ సంకలనల లోకవితలు రాశారు కామారెడ్డి లోని జా తీయ సాహిత్య పరిషత్ ,హిత సాహితీ తెలంగాణ రచయితల సంఘం ఎన్నికలముచ్చట్లుము దలగు సాహితి సంస్థల్లో క్రియా శీలంగా పాల్గొని సాహితి సేవచే స్తున్నారు అమ్మ ఒడి నిత్య చై చైతన్య శైలి హరితహారం,చెట్లు అందుకే ప్రేమించు ,నీటిబొట్టు అల్లా ప్రేమ అంగన్వాడి అభల ఎన్నికల ముచ్చట్లు ఆధ్యాత్మిక విషయాలు మహనీయులవ్యక్తి త్వాలపై ఆశు కవిత్వం రాసారు నేటినిజం,ప్రజాకలం,జనదీపిక,దిన,వార పత్రికలకు ర చనలు పంపుతారు. దాదాపు 50 వివి ధ రచయితల పుస్తకాలను కవి తాసంపుటిలను సమీక్షచేశారు.

వివిధ సంకలనలలో కూడా కవితలుపి.వి ,అమ్మ,వేంకటేశ్వరునికిహారాలు ,ఎన్నిల్లముచ్చట్లుకరోనాసమయంలోప్రజలను జాగ్రత్తపరిచే



కవితలనురాశారు ఫేస్బుక్, వాట్సప్ వేదికలుగా ని ర్వహించబడుతున్న శ్రీ శ్రీ కళా వేదిక, మహతి సాహితీ సంఘం, గౌతమేశ్వరి సాహితి సంస్థ ,దర్పణం సాహితి వేదిక మంజీరా రచయితల సంఘం ఎన్నిళ్లముచ్చట్లు,తెరవే,తెరసం మొదలగు వేదికల ద్వారా 500 కవితలకు పైగా రాశారు. కనీసం వారానికి మూడు కవితల చొప్పున రాస్తునే ఉ న్నారు.చాలమంది నా తెలుగును చూసి తెలుగు లెక్చరర్ గా భ్రమపడతారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా కామారెడ్డి జిల్లా కేంద్రం లో నిర్వహించిన హరితహారం కాళోజి,సినారె జయంతులు మొదలగు వాటిలో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినారు ఓటు విలువను తెలిపే ఎన్నికలముచ్చట్లు పుస్తకాన్ని రాసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరింప చేశారు.ప్రపంచ నీటిదినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జలమండలి గాంధీ గ్లోబల్ టెస్ట్ ఆధ్వర్యం లోనిర్వహించినపోటీల్లో ఉత్త మ ప్రతిభను కనబరిచి సన్మా నం పొందారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని మూడు వెల నగదు మరియు ప్రత్యేక సన్మానాన్ని పొందారు. సుధాత్రి తెలంగాణ సాహితీ సాంస్కృ తిక సంస్థ 2022 లో బాసరలో నిర్వహించిన కార్య క్రమంలో ఉపా ధ్యాయ రత్న అవార్డు మరియు ప్రముఖ సాహిత్య సంస్థ పుడమి వారిచే హైద రాబాదులో రమణా చారి చేతుల మీదుగా ఉ త్తమ ఉపా ధ్యాయ అవార్డును అందు కున్నారు. విద్యార్థుల చేత అనేకమార్లు ఉత్తమ ఉపాధ్యా యుడుగాసన్మానాలుపొందినారు.వేదిక ఏదైనా దాన్ని నిర్వ హించుటలో ఉత్తమ వ్యాఖ్యా నం చేసి పలు వురు ప్రశంసలు పొందారు. పదవీ విరమణ చేసిన వారియొక్క వ్యక్తిత్వాన్ని ప్రముఖుల వ్యక్తి త్వాన్ని కవిత రూపంలో వ్యక్తం చేస్తారు 50 కవితలు వరకు రా శారు తన ప్రోత్సహంతో భార్య ఉమారాణి అంగన్వాడీ టీచర్ చేస్తూ మహి ళా సమస్యలపై చి న్న చిన్న కవితాలు రాస్తున్నారు. తాను 30 సంవత్సరాలు పైగా బోధనా వృత్తిలోరాణిస్తున్నారు ప్రభు త్వ అధ్య పాకుడిగా పని చేస్తూసామాజిక సమస్యల పైస్పందిస్తూ కవితలు రాస్తు న్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

సూర్యాపేట,**(అఖండ భూమి)**



విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలోజరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుపిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగాఅమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2000 సంవత్సరం ఆగస్టు 28న సిపిఎం, వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లనుపొట్టనపెట్టుకుంటున్నారు. 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, బాష్ప వాయువు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లను వేయడం అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు .పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని పెద్ద ఎత్తున 100 రోజులపాటు సిపిఎం, వామపక్షాలు, ప్రజా సంఘాలఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరిగిందని చివరి దశలో కాంగ్రెస్ కలిసి వచ్చి బషీర్బాగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. నాటి నుండి దాదాపు 15 సంవత్సరాల పాటు కరెంటు చార్జీలుఏ ప్రభుత్వం పెంచలేదన్నారు. నాటి పోరాటం ఫలితంగావిద్యుత్ ప్రవేటికరన ఆగిందని అన్నారు. నేడు మళ్ళీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తారని మీటర్లకు చార్జీలు నెలకు రైతులు 3000 నుండి 3500 వరకు చెల్లించాల్సి వస్తుందని ,నేడు గృహ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారని, నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని ఇవి ఏమీ లేకుండా ఒకటే స్లాబు పెట్టి పెట్టుబడుదారులకు, వాణిజ్య వ్యాపారులకు, కుటుంబ వినియోగదారులకు అందరికీ ఒకటే స్లాబ్ పెట్టి దోపిడీ చేసేందుకు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తును అప్పగించేందుకు సబ్ కాంట్రాక్ట్ లైసెన్సు పద్ధతి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం లేకుండా బా రాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. నేటి వరకు విద్యుత్తు సమస్త కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో ఉన్నదని దీన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం,జిల్లా ఉపాధ్యక్షులుసోమపంగా జానయ్య,నారసాని వెంకటేశ్వర్లు,కడెం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వనం సోమయ్య, పులసరి వెంకట ముత్యం,గాజు గళ్ళ ముత్తయ్య, కల్లేపల్లి భాస్కర్,గుండు సైదులు,కిన్నెర వెంకన్న, జంపాల స్వరాజ్యం, కోడి ఎల్లయ్య,చారి,ఎల్లయ్య,క %శీ%డే బిక్షం పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు

**విష జ్వరాల దృష్ట్యా ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగ చేసుకోవాలి**

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట, **(అఖండ భూమి)**



వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రిని పరిశీలించి వార్డు వార్డు తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును తెలుసుకొని డాక్టర్లకు పలు సూచనలు చేశారు. విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు పరీక్షలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు వైరల్ ఫీవర్ను డెంగ్యూగా భావించి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెంగ్యూ వ్యాధిని ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రజలు బయటి చికిత్సలు చేయించుకొని ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. విష జ్వరాన్ని డెంగ్యూగా భావించరాదని ఎన్ఎస్ఓ టెస్టు అనంతరమే డెంగ్యూ గా నిర్ధారణ చేసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే చెబుతుందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మందులతో పాటు 24గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. రోగులకు ఆహారంతో పాటు అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుతుందని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని పొందాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ప్రతి వార్డు తిరుగుతూ ప్రతి రోగిని పలకరిస్తూ సమస్యలు తెలుసుకొని డాక్టర్లకు సూచనలు చేశారు. పేదలు వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టిన కలక్టర్ వారానికి రెండుసార్లు వచ్చి రోగుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం పట్ల రోగులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ శ్రీకాంత్, జనార్దన్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.